# సాంఘికశాస్త్ర అధ్యయనాలు- సామాజిక శాస్త్రాల అవగాహన

1. సాంఘిక అధ్యయనం అంటే?

జ. సమాజ అధ్యయనం

2. సమాజంలో మానవ సంబంధాలను అధ్యయనం చేసే బోధనా విషయం?

జ. సాంఘిక అధ్యయనం

3. దేని ప్రకారం సాంఘిక అధ్యయన బోధనా బాల బాలికల్లో మానవత్వ విలువలతో లౌకిక వాదం, సోషలిజం, ప్రజాస్వామ్య విలువలను పెంపొందిచాలి?

జ. మౌలిక ప్రణాళిక జాతీయ విద్యా విధానం(NPE 1986)

4. వ్యవహారిక సత్తాతత్వం వికాసం పొందిన తర్వాత సమైఖ్య విధానంలో సాంఘిక అధ్యయనాలు ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?

జ. 1916లో

5. మన దేశంలో సాంఘిక అధ్యయనం మన విద్యా ప్రణాళికలో ముఖ్యమైన భాగంగా ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?

జ. 1952లో

6. దేని ప్రకారం సాంఘిక అధ్యయనం పాఠశాల స్థాయిలో నిర్బంధ పాఠ్యవిషయంగా బోధిస్తున్నారు?

జ. సెకండరీ విద్యా కమిషన్ సూచనల పరంగా

7. వ్యక్తిని గురించి, సహచరులు, పరిసరాలతో అతనికి గల సంబంధాలను అధ్యయనం చేసేది?

జ. సాంఘిక అధ్యయనం

8. విద్యార్థుల్లో తమ దైనందిన సమస్యలను పరిష్కరించుకోవడానికి అవసరమైన సామర్థ్యం, తెలివితేటలు అభివృద్ధి పరిచేది?

జ. సాంఘిక అధ్యయనం

9. 'సాంఘిక అధ్యయనం మానవ సమాజ వ్యవస్థీకరణ, వికాసాలకూ సమాజంలోని వర్గాల్లో సభ్యునిగా ఉన్న మానవుడికి ప్రత్యక్షంగా సంబంధించిన విషయం' అని చెప్పింది?

జ. అమెరికాలో సెకండరీ విద్య పునర్వ్యవస్థీకరణపై ఓ కమిషన్

10. ''ఓ నిర్ణీత స్థలంలో, నిర్ణీత కాలంలో మానవుడి జీవితమే సాంఘిక అధ్యయనం'' అని చెప్పింది?

జ. విక్టోరియా స్కూళ్ల బోర్డుకు సంబంధించిన సాంఘిక అధ్యయన కమిటీ

11. సాంఘిక అధ్యయనం మానవునితోను, అతనికి తన సాంఘిక, భౌతిక పరిసరాలతో ఏర్పడిన అంతశ్చర్యలతోను వ్యవహరిస్తుంది అని చెప్పింది?

జ. మైఖేలీస్

12. సాంఘిక అధ్యయన ప్రధాన ధ్యేయం?

జ. విద్య

13. సాంఘిక అధ్యయన ప్రధాన లక్ష్యం?

జ. ప్రజాస్వామ్య పౌరసత్వాన్ని అభివృద్ధి చేయడం

14. ''విద్యార్థులు బాధ్యతగల పౌరులుగా తయారవడానికి, వారు నివసించే ఈ ప్రపంచం ఆవిర్భావం, దాని గురించి అవగాహన కలుగజేయడమే సాంఘిక అధ్యయన ముఖ్య ఉద్దేశం'' అని చెప్పింది?

జ. జె.ఎమ్. ఫారెస్టర్

15. విద్యార్థుల్లో విమర్శనాత్మక పరిజ్ఞానాన్ని పెపొందించడం, సామాజిక పరిణామాన్ని అవగాహన చేసుకొని వ్యక్తి క్షేమం కంటే సామాజిక సంక్షేమానికి ప్రథమ స్థానం ఇవ్వడం సాంఘిక అధ్యయన ఉద్దేశం అని చెప్పింది?

జ. జె.ఎమ్. పారెస్టర్

16. 'బోధించడానికి ఎంపిక చేసిన సామాజిక అధ్యయనాల విభాగమే సాంఘిక అధ్యయనం అన్నది?

జ. వెస్లీ

17. ప్రతి వ్యక్తికి ఉండాల్సిన సాంఘిక అధ్యయన ఆవశ్యకతను నిర్వచించినవారు?

జ. ఎం.పి. ముఫట్

18. ఓ వ్యక్తి రసాయనశాస్త్రం, గణిత శాస్త్రాల్లో దిట్ట కావచ్చు. సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండొచ్చు కానీ అతడికి తన సహచరుల పట్ల సరైన వైఖరి లేకపోతే సమాజంలో ఓ సవ్యమైన పౌరునిగా జీవించలేడు. అని నిర్వచించిన వారు?

జ. ఎం.పి. ముఫట్

19. సాంఘిక అధ్యయనం జీవించడం అనే కళ గురించి అవగాహన కలిగిస్తుంది అని అన్నది?

జ. ఎం.పి. ముఫట్

20. సాంఘిక అధ్యయనం అంటే చారిత్రక, భౌగోళిక సాంఘిక విషయాల అంతర్ సంబంధాల అధ్యయనం అని నిర్వచించిన వారు?

జ. జేమ్స్ హేమింగ్స్

21. భారతీయ విద్యలో సాంఘిక అధ్యయనం తులనాత్మకమైన ఓ నూతన పదం. సాంప్రదాయకంగా చరిత్ర, భౌగోళశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, పౌరశాస్త్రాలను విడివిడిగా బోధించే వివిధ సామాజిక శాస్త్రాలను కలిపి ఓ అధ్యయన శాస్త్రంగా పరిగణించి బోధించడమే దీని ఉద్దేశం అని వివరించింది?

జ. భారతీయ మాధ్యమిక విద్యాసంఘం

22. బాల బాలికలు ఈ సమాజం ఎలా ఆవిర్భవించిందో తెలుసుకొని కుటుంబం, సమాజం, జాతులు, రాష్ట్రం, దేశాల్లో మంచి పౌరులుగా ఎదిగేట్లు చేయడం దీని ప్రధాన లక్ష్యం అని వివరించింది?

జ. భారతీయ మాధ్యమిక విద్యాసంఘం

23. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దేది?

జ. సాంఘిక అధ్యయనం

24. వ్యక్తులు-వ్యక్తులు, పరిసరాలు-వ్యక్తుల మధ్య ఉన్న సంబంధాన్ని తెలిపేది?

జ. సాంఘిక అధ్యయనం

25. వివిధ సామాజిక శాస్త్రాల నుంచి విషయాలను సంగ్రహించి సమన్వయం చేసేది?

జ. సాంఘిక అధ్యయనం

26. విద్యార్థులు సమాజంలో తమ మనుగడ సాగించడానికి ఉపయోగకరమైన మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి అవసరమైన విలువలు, వైఖరులు, అభిరుచులు, నైపుణ్యాలను పెంపొందించడం?

జ. సాంఘిక అధ్యయన ప్రధాన ఉద్దేశం

27. నిత్యనూతనమైంది, సామాజిక పరిణామ క్రమం ప్రకారం పరిణామం చెందుతూ ఉండేది?

జ. సాంఘిక శాస్త్రం

28. వ్యక్తి దైనందిన జీవితంలో ఎదుర్కోవాల్సిన పరిస్థితులు, సమస్యల గురించి అధ్యయనం చేసేది?

జ. సాంఘిక శాస్త్రం

29. గత చరిత్రతో పాటు సమకాలీన మానవ చరిత్రనూ అధ్యయనం చేసేది?

జ. సాంఘిక శాస్త్రం

30. మానవుల నిజ జీవితానికి సంబంధించింది, విద్యార్థులకు వాస్తవమైన ఉదాహరణలు ఇచ్చేది?

జ. సాంఘిక అధ్యయనం

31. విద్యార్థులను క్రియాశీలురుగా, ఉత్తమ ప్రజాస్వామ్య పౌరులుగా వారి బాధ్యతలు, కర్తవ్యాన్ని నిర్వర్తించడంలో సహాయపడేది?

జ. సాంఘిక అధ్యయనం

32. విద్యార్థులకు, సామాజిక అనుభవం, సామాజిక జ్ఞానం, వివిధ వైఖరులు దేని ద్వారా వస్తాయి?

జ. సాంఘిక అధ్యయనం

33. ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం, సహనం, సమతా భావం, సహకారం, వంటివి విద్యార్థుల్లో పెంపొందించేది?

జ. సాంఘిక అధ్యయనం

34. విద్యార్థులకు సామాజిక అనుభవాలు, ఉత్తమ వైఖరులతో పాటు సమాజంలో వ్యక్తుల మధ్య ఉండే సంబంధాల గురించి సమాచారాన్ని అందించేది?

జ. సాంఘిక అధ్యయనం

35. వివిధ సంస్థల మధ్య సంబంధాలను వాటి ఆవశ్యకత సమాచారాన్ని అందించేది?

జ. సాంఘిక అధ్యయనం

36. విద్యార్థులు సామాజిక ప్రమాణాలను తెలుసుకొని, సచ్ఛీలత, సత్ప్రవర్తన, సరైన వైఖరులు, ఆసక్తులు, ఆదర్శాలు దేని ద్వారా పెంపొందించుకుంటారు?

జ. సాంఘిక అధ్యయనం

37. సామాజిక, ఆర్థిక సమస్యలైన పేదరికం, నిరుద్యోగం, ప్రాంతీయ అంతరాలు, అధిక జనాభా, ద్రవ్యోల్బణం, రవాణా, కాలుష్యం, వంటివి ఎదుర్కొని సమాజాభివృద్ధిలో పాలు పంచుకునేందుకు సహాయపడేది?

జ. సాంఘిక అధ్యయనం

38. సమాజంలో మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ భవిష్యత్తుని సరైన దిశలో మలచుకునేందుకు, మారుతున్న సమాజం, దేశం, ప్రపంచ స్వభావ స్వరూపాలు స్థితి గతుల గురించి తెలుసుకోవడానికి తోడ్పడేది?

జ. సాంఘిక అధ్యయనం

39. ప్రపంచమంత విశాలం, భూమిపై మానవుని చరిత్ర అంత సుదీర్ఘమైంది?

జ. సాంఘిక అధ్యయనం పరిధి

40. ఓ పాఠ్య విభాగ బోధన కార్యక్రమాల్లో విద్యార్థులకు ఎంత వరకు బోధనానుభవాలను కలుగ చేయాలో నిర్ణయించేది?

జ. సాంఘిక అధ్యయనాల పరిధి

41. పాఠ్యవిభాగం సమగ్రత, అవధులను తెలిపేది?

జ. సాంఘిక అధ్యయనాల పరిధి

42. విద్యార్థులకు కలిగించాల్సిన అభ్యసనానుభవాలను బట్టి బోధనా కార్యక్రమంలో చేర్చాల్సిన పాఠ్యాంశం వైవిధ్యాన్ని సూచించేది?

జ. సాంఘిక అధ్యయనాల పరిధి

43. పాఠశాలలో సాంఘిక అధ్యయన బోధన ప్రధాన లక్ష్యం?

జ. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం

44. విద్యార్థులకు ఈ నాటి ప్రపంచ స్వరూపాన్ని వివరించి వారిలో కొన్ని ప్రత్యేక నైపుణ్యాలు, అలవాట్లను కలిగించి ప్రజాస్వామ్య సమాజంలో ఉత్తమ పౌరులుగా రూపొందించడమే?

జ. సాంఘిక అధ్యయనం ముఖ్య అవసరం

45. సాంఘిక అధ్యయనానికి మరో పేరు?

జ. మానవ అధ్యయన శాస్త్రం

46. ప్రజల మధ్య సంబంధాలను గురించి ప్రధానంగా తెలియజేసేది?

జ. సాంఘిక అధ్యయనం

47. సాంఘిక అధ్యయనం మూడు ప్రధాన సంకల్పాలు?

జ. 1. వ్యక్తి అవసరాలను తీర్చడం

2. విద్య, సాంఘిక, వైజ్ఞానిక సంబంధమైన జ్ఞానాన్ని సంపాదించడం

3. సాంఘికావసరాలకనుగుణంగా పౌరులకు కావాల్సిన విద్యను అందించడం

48. మాధ్యమిక పాఠశాల స్థాయిలో విద్య లక్ష్యం?

జ. విద్యార్థులకు సాధారణ విద్యను అందించడం

49. విద్యార్థుల్లో వారి భవిషత్తుకు అవసరమైన ఆర్థిక, సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక, భౌతిక అనుభవాలను, అభిలషణీయమైన వైఖరులు, నైపుణ్యాలను, ఆసక్తులను పెంపొందించేది?

జ. సాంఘిక అధ్యయనం

50. మానవుడి వ్యవహారాల్లో సామాజిక, సాంస్కృతిక విషయాలను చర్చించేదే సామాజిక అధ్యయనం?

జ. న్యూ ఎన్‌సైక్లోపీడియా(బిటానికా ఉద్దేశానుసారం)

51. సహజీవనం, విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే విజ్ఞానం, నైపుణ్యం కలిగించేది?

జ. సాంఘిక అధ్యయనం

52. సామాజిక శాస్త్రాల ప్రధాన దృక్పథం?

జ. నూతన జ్ఞానాన్వేషణ

53. ప్రాథమిక తరగతులలో బాలబాలికలకు కావాల్సిన భౌగోళిక, సాంఘిక, సాంస్కృతిక అంశాలు కలిగి ఉన్న దాన్ని ఏమంటారు?

జ. పరిసరాల విజ్ఞానం

54. మాధ్యమిక, ఉన్నత తరగతుల్లో బోధనాంశాలను ఏమంటారు?

జ. సాంఘిక అధ్యయనం

55. పాఠశాల స్థాయిలో బాల బాలికలకు నిర్దేశించింది?

జ. సాంఘిక అధ్యయనం

56. వయోజనుల కోసం నిర్దేశించింది?

జ. సామాజిక శాస్త్రాలు

57. ఆచరణ యోగ్యమైంది?

జ. సాంఘిక అధ్యయనం

58. సిద్ధాంత పరమైనటు వంటిది?

జ. సామాజిక శాస్త్రం

59. ప్రాథమిక, మాధ్యమిక పాఠశాల స్థాయి విద్యార్థుల కోసం క్లుప్తంగా రూపొందించింది?

జ. సాంఘిక అధ్యయనం

60. సమాజం గురించి వివరంగా బోధించడానికి జూనియర్, డిగ్రీ కళాశాలల్లో, రూపొందించింది?

జ. సామాజిక శాస్త్రాలు

61. జ్ఞానానికి ప్రాముఖ్యతనిచ్చేది?

జ. సామాజిక శాస్త్రం

62. జ్ఞానానికి సంబంధించిన అభ్యసనానుభవాలను కలుగజేసేది?

జ. సాంఘిక అధ్యయనం

63. ప్రజాస్వామ్యంలో పౌరులకు ఉండాల్సిన లక్షణాలు, గుణ గణాలను వివరించేది?

జ. సాంఘిక అధ్యయనం

64. మానవుని కార్యకలాపాల్లో సాంకేతిక విద్య ప్రభావం, జాతి, సంస్కృతి కట్టుబాట్లలో వస్తున్న మార్పులను తెలిపేది?

జ. చరిత్ర

65. నేటి సాంఘిక సమస్యలను అర్థం చేసుకోవడానికి, సమాజంలో బాల బాలికలు తమ స్థానాన్ని తెలుసుకొని తమ బాధ్యతను నిర్ణయించుకోవడానికి ఉపకరించేది?

జ. చరిత్ర

67. సాంఘిక అధ్యయనంలో అతి ప్రధానమైన అంశం?

జ. చరిత్ర

68. సమాజంలో తలెత్తుతున్న సమస్యలను పరిశీలించి, విశ్లేషించి, పరిష్కరించడానికి ఉపయోగపడేది?

జ. చరిత్ర

69. ప్రాచీన మానవుల ఆచార వ్యవహారాలను కాలానుగుణంగా వాటిలో వచ్చిన మార్పులను తెలిపేది?

జ. చరిత్ర

70. గతాన్ని గురించి వివరించేది?

జ. చరిత్ర

71. మానవుడు అనాదిగా రాజకీయ, సాంఘిక, ఆర్థిక, మన, విజ్ఞాన కళా సారస్వత రంగాల్లో సాధించిన జయాపజయాలను వివరించేది?

జ. చరిత్ర

72. ప్రపంచంలో భౌతిక, సాంస్కృతిక అంశాలు ఏ విధంగా విస్తరించి ఉన్నాయో వివరించేది?

జ. భూగోళ శాస్త్రం

73. ప్రకృతి, పరిసరాలు, సాంఘిక, ఆర్థిక పరిస్థితుల మధ్య సంబంధాన్ని తెలిపే శాస్త్రం?

జ. భూగోళ శాస్త్రం

74. వివిధ దేశాల ప్రజల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులు, వృత్తులు, జీవన ప్రమాణం, తదితర అంశాలను గురించి తెలియజేసేది?

జ. ఆర్థిక శాస్త్ర అధ్యయనం

75. ఇంగ్లండ్ దేశం పటిష్టమైన నౌకాదళాన్ని ఏర్పర్చుకొని ప్రపంచ సామ్రాజ్యాన్ని స్థాపించడానికి కారణం?

జ. ఆ దేశ ఉనికి

76. ఓ దేశం ఉనికి, స్థితిగతులు ఆ దేశంలో దేన్ని ప్రభావితం చేస్తాయి?

జ. సాంఘిక జీవనం

77. బాల బాలికలను ఉత్తమ పౌరులుగా తయారుచేయడం, వారిలో ఉన్నతమైన శీల సంపదను పెంపొందించడం?

జ. పాఠశాల స్థాయిలో పౌరనీతి శాస్త్ర ప్రధాన బోధనోద్దేశం

78. మానవుడి అవసరాలు, కోరికలను సంతృప్తి పరచడానికి అతడు చేసే వివిధ ప్రయత్నాలను తెలిపేది?

జ. ఆర్థిక శాస్త్రం

79. సమాజం లేదా సామాజిక వ్యవస్థల గురించి అధ్యయనం చేసేది?

జ. సమాజ శాస్త్రం

80. వ్యక్తికి, సామాజిక సంస్థలకు మధ్య సంబంధాలను అధ్యయనం చేసేది?

జ. సమాజ శాస్త్రం